# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 32 పేజీలు - 6 గురువారం 26 డిసెంబర్ 2024


## బౌన్సర్లను పెట్టిందే రేవంత్‌రెడ్డి : రఘునందన్‌రావు



**తొలిఅక్షరం/మెదక్, డిసెంబర్ 25:** బౌన్సర్ల దుకాణం పెట్టిందే రేవంత్ రెడ్డి అని రఘునందన్ రావు పేర్కొన్నారు. ప్రయివేటు బౌన్సర్లను తీసుకువచ్చి నూకిపిచ్చే సంస్కృతి రాష్ట్రానికి తీసుకొచ్చిందే రేవంత్ రెడ్డి. పీసీసీ చీఫ్‌గా ఉన్నప్పుడు చుట్టూ బౌన్సర్లని పెట్టుకొని జనాలను పక్కకు నూకే కార్యక్రమం మొదలు పెట్టిందే రేవంత్ రెడ్డి. అల్లు అర్జున్ పంచాయితీలో బౌన్సర్లలను ఎందుకు తీసుకొస్తున్నారు? అని రఘునందన్ రావు ప్రశ్నించారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్‌కు చిత్తశుద్ధి ఉంటే బౌన్సర్ల వ్యవస్థను మొత్తం రద్దు చేయమని చెప్పండి అని ఎంపీ రఘునందన్ రావు సూచించారు.



## అటల్ బిహారీ వాజ్‌పేయి నాణెన్ని విడుదల చేసిన ప్రధాని మోదీ

- వాజ్‌పేయికి ఘన నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని ప్రముఖులు

**తొలిఅక్షరం/న్యూఢిల్లీ, డిసెంబర్ 25:** దివంగత ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయీ 100వ జయంతి ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మోదీ ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు. వాజ్‌పేయీ వందవ జయంతి సందర్భంగా రూ.100 స్మారక నాణేన్ని రిలీజ్ చేశారు. అంతేకాకుండా స్టాంప్‌ను కూడా మోదీ విడుదల చేశారు. మరోవైపు వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా ఇవాళ ఢిల్లీలోని సదైవ్ అటల్ స్మారకం వద్ద నేతలు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళి అర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్, స్పీకర్ ఓం బిర్లా , ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, హెచ్‌డీ కుమార స్వామి ఇతర కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఏపీ సీఎం చంద్ర బాబు సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, బీజేపీ నేతలు వాజ్‌పేయికి నివాళి అర్పించారు.

# మోదీ పేదల ప్రభుత్వం

- పేదలకు అనుకూలంగా నిర్ణయాలు
- మెదక్ చర్చి క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్
- వనదుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు





**తొలిఅక్షరం/మెదక్,డిసెంబర్25:** వందేళ్లు పూర్తిచేసుకున్న మెదక్ చర్చికి దేశస్థాయిలో గుర్తింపు ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు విజ్ఞప్తి మేరకు మెదక్ చర్చి అభివృద్ధికి నిధులు కేటాయించామని చెప్పారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఇక్కడికి వచ్చానని.. సీఎం హోదాలో మళ్లీ వస్తానని అప్పట్లో మాటిచ్చానని రేవంత్‌రెడ్డి గుర్తుచేసుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లలో దళిత, గిరిజన క్రైస్తవులకు అత్యధికంగా లబ్ది చేకూరుతుందన్నారు. ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10లక్షలకు పెంచామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. రైతులకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేశామని సీఎం వివరించారు. మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏసు భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వందేళ్లు పూర్తి చేసుకున్న మెదక్ చర్చి గొప్ప దేవాలయంగా గుర్తింపు పొందిందని తెలిపారు. చారిత్రక చర్చి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం వివరాలు 2లో



## త్వరలో అతిషి అరెస్టు చేసే అవకాశం : కేజ్రీవాల్

**తొలిఅక్షరం/న్యూఢిల్లీ, డిసెంబర్ 25:** ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. త్వరలో ఢిల్లీ సీఎం అతిశీని అరెస్ట్ చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేజ్రీ ట్వీట్ పెట్టారు. త్వరలో జరగబోయే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆప్ ప్రభుత్వం రెండు రోజుల క్రితం మహిళా సమ్మాన్ యోజన, సంజీవన యోజన పథకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పథకాలు ప్రకటించడం కొందరికి నచ్చలేదని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సీఎం అతిశీని తప్పుడు కేసులో అరెస్ట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. అంతకంటే ముందు పలువురు ఆప్ నేతల ఇళ్లలో సోదాలు జరగొచ్చని పేర్కొన్నారు.

## రేవతి కుటుంబానికి రూ.2 కోట్ల పరిహారం



**తొలిఅక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 25:** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో తీవ్ర ంగా గాయపడిన బాలుడు శ్రీతేజ్ ను పరామర్శించారు నిర్మాత దిల్ రాజు, అల్లు అరవింద్, పుష్ప ప్రొడ్యుసర్ ఎలమంచిలి రవి. అనం తరం బాలుడు శ్రీతేజ్ తండ్రికి ధైర్యం చెప్పిన నిర్మాతలు అతడి కుటుంబానికి రూ.2 కోట్లు పరిహారం అందజేస్తున్నట్లు నిర్మాత అల్లు అరవింద్ తెలి పారు ప్రస్తుతం కిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు శ్రీతేజ్. అల్లు అర్జున్ తరపున రూ.1 కోటి, పుష్ప 2 నిర్మా తలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50 లక్షలు ఇవ్వ నున్నట్లు తెలిపారు ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, పుష్ప 2 నిర్మాత రవి శంకర్‌తో కలిసి అల్లు అరవింద్ కిమ్స్ ఆసు పత్రికి వెళ్లారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. అనంతరం బాలుడు తండ్రి భాస్కర్ తో మాట్లాడి అతడికి ధైర్యం చెప్పారు. అనంతరం అల్లు అరవింద్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్లు సాయం చేయను న్నట్లు తెలిపా రు. మైత్రీ మూవీస్ సంస్థ భారీ మొత్తంలో ఆర్థిక సహాయం చేసిన సంగతి తెలిసిందే.డిసెంబర్ 4న సంధ్య థియే టర్ వద్ద జరిగిన తొక్కిస లాటలో రేవతి అనే మహిళ మరణించిన సంగతి తెలిసిందే. అదే ఘటనలో రేవతి కుమారు డు శ్రీతేజ్ తీవ్రం గా గాయపడ్డాడు. దీంతో అతడిని కిమ్స్ ఆసు పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు హెల్త్ బులె టిన్స్ విడుదల చేస్తున్నారు. కిమ్స్ ఆసుపత్రి వర్గాలు.

## హామీలు అమలు విఫలమైన

# కాంగ్రెస్ ప్రభుత్వం

- మహిళలను నమ్మించి మోసం చేసిన రేవంత్‌రెడ్డి
- పండుగలకు కనీసం బట్టలు కూడా ఇవ్వలేని కాంగ్రెస్ : ఎమ్మెల్సీ కవిత



**తొలిఅక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 25:** ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలను నమ్మించి మోసం చేసిందని కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయని ఆమె ఎద్దేవా చేశారు. మెదక్ చర్చిని సందర్శించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని సీఎం ప్రకటిస్తారని మహిళలకు ఆశించారు. కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ఊహించారు. కానీ ప్రభుత్వం ఎటువంటి ఆలోచన చేయడం లేదు. రాష్ట్రంలోని ఒక్కో ఆడబిడ్డకు ప్రభుత్వం రూ. 30 వేలు బాకీ పడింది. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీ ఇవ్వలేదు. తక్షణమే వివరాలు 2లో




## క్రిస్మస్‌తో శాంతి, సౌభ్రాతృత్వం, సహనం

- తోటివారిని ప్రేమించండి.. తోటి వారికి ఉపకారం చేయండి : మాజీ మంత్రి హరీశ్‌రావు

## బీజేపీ పార్టీ నేతల బుర్రలు పనిచేయడం లేదు : రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్




## అంబేడ్కర్ గురించి మాట్లాడే అర్హత లేదు

- అల్లు అర్జున్ విషయంలో ఏదో మతలబు ఉంది: బండి



**తొలిఅక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 25:** అంబేడ్కర్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ నేతలకు లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. 'ఎన్టీఆర్ మార్గ్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తాళాలు వేశారు. ఆయన చరిత్ర తెలిపేలా ఉన్న గదుల్లోకి వెళ్లనివ్వడం లేదు. సీఎం హోదాలో రేవంత్‌రెడ్డిఒక్కసారి కూడా అక్కడికి వెళ్లలేదు. భాజపా ఒత్తిడి మేరకు గత భారాస ప్రభుత్వం ఆ విగ్రహ నిర్మాణం పూర్తి చేసింది. అంబేద్కర్‌కు సంబంధించిన పంచ తీర్థాలను రాహుల్ గాంధీ దర్శనం చేస్కోవాలి. అల్లు అర్జున్ ఎపిసోడ్ వెనక చాలా అనుమానాలు వస్తున్నాయి. సినీ పరిశ్రమ ఆంధ్రాకు పోవాలని కాంగ్రెస్ నాయకులు కోరుకుంటున్నారు. ఇండస్ట్రీ ఆంధ్రాకు తరలివెళ్తే తెలంగాణకే నష్టం. మంత్రులు, కాంగ్రెస్ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుకుండా వారి అధిష్ఠానం అదుపులో పెట్టాలని బండి సంజయ్ అన్నారు.

## అదుపు తప్పి పల్టీలు కొట్టిన కారు.. ఇద్దరు దుర్మరణం




**తొలిఅక్షరం/యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 25:** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భువనగిరి బొమ్మపల్లి చౌరస్తాలో ఓ ఇన్నోవా కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డు ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఈ ఆరుగురు యాదగిరిగుట్ట దర్శనం అనంతరం హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.

# హామీలు అమలు విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40 శాతం నేరాలు పెరిగాయి. నేరాల పెరుగుదల.. ప్రభుత్వం మహిళల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసే సోయి ప్రభుత్వానికి లేదు. మహిళలు చూస్తూ ఊరుకోబోరు.. కచ్చితంగా ప్రశ్నిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును ఎగ్గొట్టింది. తక్షణమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలి. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే ప్రయత్నం చేయవద్దు. కేంద్ర ప్రభుత్వపు నిబంధలను అమలు చేస్తే 30 శాతం రైతులకు కూడా రైతు భరోసా రాదని కవిత పేర్కొన్నారు. మొక్కజొన్నలు, కందులు, సోయాబీన్, పత్తి వంటి పంటలను మద్ధతు ధరను పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైంది..? ఏడాది కాలంగా ఏ ఒక్క పంటకు మద్ధతు ధర ఇవ్వడం లేదు. చక్కెర ఫ్యాక్టరీలను ఎప్పుడు ఓపెన్ చేస్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సిందే. తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేయాలని కవిత డిమాండ్ చేశారు. తెలంగాణకు తలమానికం మెదక్ చర్చి. బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు క్రైస్తవులకు పేగుబంధం ఉంది. తెలంగాణ కోసం ప్రార్థన చేయని చర్చి లేదు. మత సహనానికి నిదర్శనం మెదక్. మెదక్ జిల్లాను కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారు. కేసీఆర్ గోదావరి జలాలతో సింగూరును నింపారు. మెదక్‌కు నీళ్లు వచ్చే కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను ప్రభుత్వం నిలిపివేడయం దారుణం. కేసీఆర్‌పై కోపాన్ని మెదక్ ప్రజలపై తీర్చుకుంటే ఏమొస్తుంది..? కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను కొనసాగించాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# తనపై అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపారు

## పైశాచిక ఆనందం పొందుతున్న రేవంత్ : నరేందర్‌రెడ్డి



**తొలిఅక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 25:** కావాలనే సీఎం రేవంత్‌రెడ్డి తనపై అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపించారని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు. లగచర్ల దాడి ఘటనలో తనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని మండిపడ్డారు. 37 రోజులు జైల్లో పెట్టి రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందారని అన్నారు. లగచర్ల ఘటనలో కేటీఆర్‌ను కూడా ఇరికించే ప్రయత్నం చేశారని పట్నం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఓట్లు వేసి గెలిపించిన రైతులకు బేడీలు వేసిన ఘనత రేవంత్ రెడ్డిదే అని ధ్వజమెత్తారు. ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టాలని రేవంత్ రెడ్డికి సూచించారు. రైతుబంధుపై పెద్ద పెద్ద మాటలు చెప్పి మాట తప్పారని రేవంత్ రెడ్డిని పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు. అల్లు అర్జున్ అంశంపై గంటసేపు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లా డారని పేర్కొన్నారు. కానీ రైతుల సమస్యలపై మాట్లాడ మంటే సభను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి నోటీసులు

**తొలిఅక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 25:** హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి బంజారాహిల్స్ పోలీసులు నోటిసులు ఇచ్చారు. గురువారం ఉదయం 10 గంటలకు విచారణకు రావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. బంజారాహిల్స్ సీఐ విధులకు ఆటంకం కలిగించారనే కేసులో విచారణకు హాజరుకావాలని ఈ నోటీసులిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై 4న బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనతో పాటు 20మంది అనుచరులపై సైతం కేసు నమోదైంది. విధులను అడ్డగించడంతో పాటు బెదిరింపులకు దిగారని ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే, సీఎం రేవంత్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్‌రెడ్డి కలిసి తన ఫోన్‌ని ట్యాప్ చేస్తున్నారని.. వీరిద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదు చేసేందుకు ఈ నెల 4వ తేదీన పాడి కౌశిక్ రెడ్డి పీఎస్‌కి వెళ్లారు. బంజారాహిల్స్ ఏసీపీకి ఉదయం ఫోన్ చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు రమ్మన్నారని.. తాను స్టేషన్‌కు వెళ్లేకన్నా ముందే ఏసీపీ వెళ్లిపోయారని.. సీఐ సైతం వెళ్లిపో యేందుకు ప్రయత్నిస్తే తనతో పార్టీ కార్యకర్తలు ప్రశ్నించానని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తాను ఎమ్మెల్యే అనే గౌరవం లేకుండా సీఐ ప్రవర్తించారని.. డీజీపీ కన్నా ఎక్కువ ప్రోటోకాల్ ఎమ్మెల్యేకు ఉంటుందని .. పదవులు లేని సీఎం సోదరులకు పో లీసులు వంగి వంగి దండాలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# మాది పేదల ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

నిధులు విడుదల చేసిందన్నారు. అలాగే మెదక్ చర్చితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా రేవంత్ గుర్తుచేశారు. శతాబ్ది ఉత్సవాలు, భక్తులతో క్రిస్మస్ జరుపుకోవాలనే ఇక్కడకు వచ్చానని తెలిపారు. తమది పేదల ప్రభుత్వమని.. పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంలో దళితులు, గిరిజనులకు మేలు జరుగుతోందన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు పొంగులేటి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు.కాగా.. మెదక్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ రఘునందన్ రావు తదితరులు వన దుర్గాదేవిని దర్శించుకున్నారు. ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మెదక్ చేరుకున్న సీఎం రేవంత్.. అక్కడ ఏడుపాయల వనదుర్గా భవాని ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మెదక్ చర్చికి చేరుకున్నారు. అక్కడ చర్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆపై అక్కడ నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

# క్రిస్మస్‌తో శాంతి, సౌభ్రాతృత్వం, సహనం

● **తోటివారిని ప్రేమించండి.. తోటి వారికి ఉపకారం చేయండి : మాజీ మంత్రి హరీశ్‌రావు**

**తొలిఅక్షరం/సిద్దిపేట, డిసెంబర్ 25:** ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, కరుణ, శాంతి ఇతరుల పట్ల చూపించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు కోరారు. సిద్దిపేటలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏసు క్రీస్తు జన్మించిన డిసెంబర్ మాసం వచ్చిందంటే క్రైస్తవులందరికీ సంతోషంగా ఉంటుందని అన్నారు. ఈ క్రిస్మస్ మనందరికీ శాంతిని, సౌభ్రాతృత్వాన్ని, సహనాన్ని, క్షమాగుణాన్ని నేర్పుతుందని పేర్కొన్నారు. ఎదుటివారి పట్ల జాలి, దయ, క్షమాగుణం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు ప్రబోధించారని హరీశ్‌రావు అన్నారు. తోటివారిని ప్రేమించండి.. తోటి వారికి ఉపకారం చేయండి.. పది మందికి సహాయం చేసినపుడే నీ జన్మ ధన్యమవుతుందని ప్రభువు చెప్పారని తెలిపారు. తనను శిలువ వేసిన వారిని, తనను నానా మాటలు అన్నవారిని కూడా క్షమించండి అన్న గొప్ప దయామయుడు ఏసు క్రీస్తు అని కొనియాడారు. అందుకే ఏసుక్రీస్తు గొప్పతనాన్ని ప్రపంచమంతా గుర్తించిందని అన్నారు. దేశంలో క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా జరిపిన ఒకే ఒక ముఖ్యమంత్రి కేసీఆర్ అని హరీశ్‌రావు కొనియాడారు. క్రిస్మస్ తెల్లవారి బాక్సింగ్




డే రోజు కూడా కేసీఆర్ సెలవుగా ప్రకటించారని గుర్తుచేశారు. బతుకమ్మ పండుగకు హిందువులు, రంజాన్ పండుగకు ముస్లింలు, క్రిస్మస్ పండుగకు క్రైస్తవులు కొత్త బట్టలతో ఉండాలని కేసీఆర్ పదేళ్లపాటు తోఫాను అందించారని తెలిపారు. కానీ, దురదృష్టవశాత్తు ఇప్పుడున్న ప్రభుత్వం ఆ తోఫాలను కొనసాగించకుండా ఆపేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మీ అందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని, మీ కోరికలు, కలలన్నీ నిజం కావాలని ఆకాంక్షిస్తున్నానని హరీశ్‌రావు అన్నారు. మీ భవిష్యత్తు బంగారుమయం కావాలని, ఉజ్వలంగా ఉండాలని ఆ ఏసు ప్రభువును మనసారా ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఏసు ప్రభువు చెప్పిన విషయాలన్నింటినీ మనం జీవితంలో ఆచరించాలన్నారు. అప్పుడే అపుడే ఏసు ప్రభువు పట్ల మనం నిజమైన భక్తి చూపిన వారమవుతామని పేర్కొన్నారు.

# బతికినన్న రోజులు అంబేడ్కర్‌ను అవమానించిన కాంగ్రెస్

● **వాజ్‌పేయ్ శతజయంతి వేడుకల్లో కిషన్ రెడ్డి, బండి**

**తొలిఅక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 25:** ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అంబేద్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించిందని అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసిన అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఓడించిందని తెలిపారు. మంత్రిగా ఉన్న అంబేద్కర్‌తో నెహ్రూ రాజీనామా చేయించారని పేర్కొన్నారు.954 నుంచి 88 వరకు నెహ్రూ, ఇందిరాగాంధీ సహా 21 మందికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చిందని.. కానీ అంబేద్కర్‌ను ఎందుకు విస్మరించిందో సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో అంబేద్కర్ ఫొటో కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. అబద్దాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. దేశ ప్రజల స్ఫూర్తి ప్రదాత వాజ్‌పేయీ అని.. భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలకు ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఆయన ఎప్పుడూ



పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పనిచేశారని చెప్పారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా ప్రజా తీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం వాజ్‌పేయీ ఆశయాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ తీసుకొచ్చిందని మండిపడ్డారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ ప్రధాని వాజ్‌పేయీ భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలను ప్రపంచానికి చాటారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన వాజ్‌పేయీ శత జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. చిత్రపటానికి నివాళి అర్పించిన అనంతరం మాట్లాడారు. వాజ్‌పేయీ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పని చేశారని పేర్కొన్నారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా.. ప్రజాతీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని కొనియాడారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్తున్న పార్టీ భాజపా అన్నారు. అబద్దాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు. అబద్దాల్లో ఆ పార్టీకి ఆస్కార్ అవార్డు ఇవ్వవచ్చన్నారు. బడుగు, బలహీనర్గాలు ప్రధాని నరేంద్ర మోదీకి (ఖఓ ఓనీటతి) మద్దతుగా ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమ్యూనిస్టు వేషాన్ని వేసుకొని ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని భాజపా ఎంపీ లక్ష్మణ్ అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతోందని చెప్పారు. ఆ పార్టీ నేతలు భాజపా, కేంద్ర ప్రభుత్వం మీద విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. దేశానికి వెన్నుపోటు పొడిచి.. మీడియా ముందుకొచ్చి మొసలి కన్నీరు కారుస్తానంటే ఎవరు నమ్మరని ఎద్దేవా చేశారు. సైనికులను కూడా కాంగ్రెస్ పార్టీ అవహేళన చేసి మాట్లాడుతోందని మండిపడ్డారు.

# రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి : శ్రీనివాస్‌గౌడ్



**తొలిఅక్షరం/యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 25:** కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రైతు బంధు అమలుపై స్పష్టమైన హామీని నిలబెట్టుకోవాలి. యాదాద్రికి రాగానే రైతు బంధు హామీ గుర్తుకువస్తుంది. గ్రామాల వారిగా కలెక్టర్ నుంచి పూర్తి స్థాయి నివేదిక తీసుకురావాలి. జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి. అప్పుడే ఎన్నికలకు వెళ్ళాలి. న్యాయ పరమైన చిక్కులకు ప్రభుత్వమే బాధ్యత వ్యవహరించాలి. రూపాయి ఖర్చు లేని హామీ రిజర్వేషన్ అమలు చేయాలి అని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మన్యంకొండ వద్ద రోప్ వే, సకల వసతులు కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపాలి. టెంపుల్ సిటీలో 200 ఎకరాలు గతంలోనే కేటాయించాం. టూరిజం డెవలప్‌మెంట్ అథారిటీ కింద రూ. 2 కోట్లు కేటాయించాం. సినీ పరిశ్రమ తరలిస్తే ఊరుకోం. సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనపై బాధితులకు న్యాయం చేయాలి. రేపు వచ్చేది మా ప్రభుత్వమే, అన్నివిధాలా ఆదుకుంటాం. రియల్ ఎస్టేట్ వ్యాపారం కేసీఆర్ హయాంలో పుంజుకుంది.. ఇప్పుడు కుదేలైంది అని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

# బీజేపీ పార్టీ నేతల బుర్రలు పనిచేయడం లేదు : రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్

**తొలిఅక్షరం/న్యూఢిల్లీ, డిసెంబర్ 25:** భారతీయ జనతా పార్టీపై ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీకి పిచ్చిపట్టిందని, ఆ పార్టీ నేతల బుర్రలు పనిచేయడం లేదని ఫైరయ్యారు. 'మహిళా సమ్మాన్ యోజన ' పథకం అమలులో లేదని, ఇకముందు కూడా అమలు చేయబోవడం లేదని ఢిల్లీకి చెందిన మహిళాశిశు సంక్షేమ శాఖ మంగళవారం ఒక పబ్లిక్ నోటీస్‌ను విడుదల చేసింది. దీనిపై బీజేపీ విమర్శలు గుప్పిస్తుండటంతో సంజయ్ సింగ్ స్పందించారు. బీజేపీ ఒక అబద్ధాలకోరు పార్టీ అని, ఆ పార్టీ పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నదని ఆప్ నేత మండిపడ్డారు. బీజేపీ నేతల ఒత్తిడికి తలొగ్గి, ప్రభుత్వాన్ని బదనాం చేసేలా పబ్లిక్ నోటీస్ విడుదల చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఢిల్లీ ప్రజలు బీజేపీ నేతల తప్పుడు ప్రచారాలను నమ్మబోరని చెప్పారు. కేజ్రీవాల్ సీఎంగా ఉన్నప్పుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని, బీజేపీ మాత్రం కేంద్రంలో ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదని విమర్శించారు. 'బీజేపీకి పిచ్చిపట్టింది. బీజేపీ నేతల మెదళ్లు పనిచేయడంలేదు. బీజేపీ నేతల ఒత్తడికి తలొగ్గి తప్పుడు పబ్లిక్ నోటీస్ రిలీజ్ చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటాం. కేజ్రీవాల్ ఢిల్లీ సీఎంగా.. ఉచిత విద్యుత్, ఉచిత తాగునీరు, ఉచిత విద్య, ఉచిత వైద్యం అందుబాటులోకి తెచ్చారు. కేజ్రీవాల్ ఇచ్చిన హామీ మేరకు మహిళా సమ్మాన్ యోజన పథకం కూడా అమల్లోకి వస్తుంది. ఈ పథకం కేవలం హామీ కాదు. ఒక గ్యారంటీ' అని చెప్పారు. 'భారతీయ ఝూటా పార్టీ (బీజేపీని ఉద్దేశించి) ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చింది. విదేశీ బ్యాంకుల్లో ఉన్న బ్లాక్ మనీని బయటికి తీసుకొస్తామని చెప్పింది. రెండు కోట్ల ఉద్యోగ నియామకాలు చేపడుతామని ప్రచారం చేసింది. ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షలు జమచేస్తామని తెలిపింది. కానీ వాటిలో ఏ ఒక్క హామీని కూడా బీజేపీ నెరవేర్చలేదు. దేశాన్ని నాశనం చేశారు. పైగా వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తారు. వాళ్ల అబద్ధాలను జనం నమ్మే పరిస్థితిలో లేరు' అని సంజయ్ సింగ్ అన్నారు.





## లింగగిరి సిఎస్ఐ చర్చ్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**తొలిఅక్షరం/చెన్నారావుపేట, డిసెంబర్ 25:** క్రిస్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది జరుపుకునే మతపరమైన, సాంస్కృతిక పండుగ.ప్రతి ఏటా క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా అంగరంగ వైభవంగా జరుపుకుంటారు.అయితే చెన్నారావుపేట మండల కేంద్రంలోని లింగగిరి గ్రామంలో గల సి ఎస్ ఐ చర్చిలో క్రైస్తవ భక్తులు భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండుగను తెల్లవారుజామున 4:30 నుండి పాటలు మరియు దేవుడి మాటలను గుర్తు చేసుకుంటూ ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వివిధ పనుల నిమిత్తం ఊరు నీ వదిలి వెళ్లినటువంటి కుటుంబ సభ్యులు తిరిగి ఈ పండుగ రోజున ఒకరినొకరు కలుసుకొని పండగ యొక్క శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ సంతోషాన్ని వ్యక్తం చేయడంతో ఆలయ ప్రాంగణమంతా పండగ వాతావరణంతో నిండిపోయింది.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**తొలి అక్షరం/గణపురం:** మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు గుండా అన్నపూర్ణ సుమన్ ల కుమార్తె నామకరణ మహోత్సవం బుధవారం విజయ బాలాజీ గార్డెన్స్ గార్డెన్స్ లో జరగక భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీఅధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, గొల్లపల్లి మాజి సర్పంచ్ తోట మానస శ్రీనివాస్, మండల బిఆర్ఎస్ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తి రెడ్డి



**తొలి అక్షరం/గణపురం:** మండలంలోని బసవరాజ్ పల్లె గ్రామంలో భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు దేవేందర్ తండ్రి బాబురావు ఇటీవల కాలంలో మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేసిన బిజెపి రాష్ట్ర అధికారి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి. వారి వెంట రాష్ట్ర కార్య వర్గ సభ్యులు చదువు రామచంద్రారెడ్డి, నాయకులు నవీన్ రావు, పూర్ణచందర్, సాయి, వంశి, ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులున్నారు.

# ఈ వ్రతం వల్ల పాలకుర్తిలో మంచి ఫలితాలు వస్తాయి

- ప్రజల సంతోషాలు, ఆయు ఆరోగ్యం కోసం సత్యనారాయణ వ్రతం
- పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు, ఝాన్సీ డా. రాజేందర్ రెడ్డి దంపతులు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 25:** సత్యనారాయణ వ్రతం వల్ల పాలకుర్తి నియోజకవర్గంలో మంచి ఫలితాలు వస్తాయని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు మరియు ఝాన్సీ డా,రాజేందర్ రెడ్డి దంపతులు అన్నారు. బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజల సుఖ సంతోషాలు మరియు ఆయు ఆరోగ్యం కోసం సత్యనారాయణ వ్రతం ఘనంగా నిర్వహించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు మరియు ఝాన్సీ డా,రాజేందర్ రెడ్డి దంపతులు సత్యనారాయణ వ్రతం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. వేదపారాయణం, ప్రత్యేక పూజలు, మరియు స్వామి ఆశీర్వాదాల కోసం ప్రజలతో కలిసి ఎమ్మెల్యే దంపతులు వేడుకల్లో పాల్గొని.ఈ సందర్భంగా యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.ప్రజల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, మరియు సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అందుబాటులో ఉందని చెప్పారు.ప్రజల ఆరోగ్యం మరియు శ్రేయస్సు ప్రజలందరికీ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండే జీవితం కోరుకోవడం తమ లక్ష్యమని అన్నారు..ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.సమాజం పట్ల సేవాభావం ఈ కార్యక్రమం ప్రజల అవసరాలను గుర్తు చేసుకోవడానికి మరియు వారి శ్రేయస్సు కోసం కృషి చేయడానికి ఒక సందేశమని చెప్పారు.ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం: సత్యనారాయణ వ్రతం వల్ల మనసు ప్రశాంతంగా ఉండటమే కాకుండా, సమాజానికి ఒకతాత్కాలిక శాంతి మరియు ఐక్యత కలిగిస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పూజారులు, మరియు అనేక భక్తులు పాల్గొన్నారు. వారు ఎమ్మెల్యే ఆధ్యాత్మిక చర్యలను ప్రశంసిస్తూ, ఇది నియోజకవర్గ అభివృద్ధికి మరియు సామాజిక ఐక్యతకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.ఈ వ్రతం నిర్వహణ ద్వారా ప్రజల శ్రేయస్సు కోసం ఎమ్మెల్యే దంపతులు తమ వంతు సేవ చేస్తుండటాన్ని ప్రజలు అభినందించారు.కార్యక్రమం ఘనంగా ముగిసి, పూజ అనంతరం ప్రసాద వితరణ చేయబడింది..

# బ్యాడ్మింటన్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

- జనవరి 4,5వ తేదిలో జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీల నిర్వహణ
- ఏసిపి జితేందర్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్25:** జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు రిటైర్ అయిన వారు అదేవిధంగా క్రీడలపై ఆసక్తి ఉన్న ప్రతీ ఒక్కరూ వయస్సుతో నిమిత్తం లేకుండా వరంగల్ క్లబ్ లో జనవరి 4,5వ తేదిలో జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలనీ ఏసిపి జితేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సంద్భంగా ఏసిపి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ... క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా బ్యాడ్మింటన్ ఆట పై మరింతమందికి మక్కువ పెరుగుతుందన్నారు. క్రీడాకారుల్లో ప్రతిభ వెలికి తీయడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.ప్రతి ఒక్కరూ వయస్సుతో సంబంధ లేకుండా క్రీడలు ఆడాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం షటిల్,బ్యాడ్మింటన్ ఆటలు పోటీలను వరంగల్, ఖమ్మం,కరీంనగర్,హైదరాబాద్ లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వయస్సుతో సంబంధం లేకుండా యువ క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చే విధంగా ప్రతి సంవత్సరం ఈ పోటీలను నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తునట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి అపూర్వ ఆదరణ పొందుతుందని అన్నారు.అనేక మంది వారి వారి వయస్సునీ దృష్టిలో ఉంచుకొని ఒక స్నేహపూరిత వాతావరణాన్ని నెలకొల్పడానికి చేసే కృషి హర్షణీయమన్నారు.క్రీడలలో రిటైర్ అయిన వారు, వయస్సు రీత్యా రిటైర్ అయిన వారు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఈ కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తుందన్నారు.వారి క్రీడాస్ఫూర్తితో పాటు మానసిక, శారీరక దృఢత్వానికి దోహదపడుతున్నందున ఈ బాధ్యత ప్రతి జిల్లాలోని ప్రముఖ వ్యక్తులకు ఇవ్వడం జరిగిందన్నారు.వారు ప్రతి సంవత్సరం విజయవంతంగా నిర్వహించడం తో గత 20 సంవత్సరాలుగా ఒక పండుగ వాతావరణాన్ని నెలకొల్పడం అభినందనీ యమన్నారు. వరంగల్‌లో ఈ సారి జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలునిర్వహించే బాధ్యత అవకాశం తనకు రావడం గర్వంగా ఉందన్నారు.వరంగల్ క్లబ్ మెంబెర్స్ అందరి సహకారంతో వరంగల్ క్లబ్ లో జనవరి 4,5వ తేదీల్లో నిర్వహించడానికి రంగం సిద్ధమైందనీ తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.జాతీయ గ్యాస్ డీలర్ల అధ్యక్షుడు,మీరా సంగీత మండలి అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ...జితేందర్ రెడ్డి వరంగల్ అతిథి సత్కారానికి పెట్టింది పేరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశామని పీవీ రావు తెలిపారు.జనవరి 4,5 తేదీలలో పండుగ వాతావరణం ఉంటుందని పేర్కొన్నారు.క్రీడలు, సంగీతం ప్రతి ఒక్కరి జీవితంలో అవసరమని అన్నారు.క్రీడలతో యువకులకు ప్రేరణతో పాటుఆరోగ్యానికి, మనోవికాసానికి ఎంతో తోడ్పడుతుందని అన్నారు.ఈ క్రీడలను నిర్వహించే నిర్వాహకులకుఅనుమతించిన వరంగల్ క్లబ్ సెక్రటరీ వారి కార్యవర్గ సభ్యులందరికి అభినందనలు తెలియజేశారు.



జాతీయ గ్యాస్ డీలర్ల అధ్యక్షుడు,మీరా సంగీత మండలి అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వర రావు

# క్రిస్మస్ ఒక ప్రాంత పండుగనే కాదు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్న పండుగ

- క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్25:** క్రిస్మస్ ఒక ప్రాంత పండుగనే కాదు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్న పండుగ క్రిస్మస్ పండుగ అనిదవర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు.వర్ధన్నపేట మున్సిపల్ కేంద్రంలోని చాల్సీ డొనీ చర్చిలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చర్చ్ లో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనలో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా చర్చిల సంఘస్తులకు దుప్పట్లను పంపిణీ చేసే కార్యక్రమానికి వర్ధన్నపేట టౌన్ చాల్సీ డొనీ చర్చ్ లో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ....వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పాస్టర్ల కుటుంబాలకు నా సొంత నిధులతో సుమారు 700 మందికి బట్టల పంపిణీ చేశానన్నారు.నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని చెప్పిన యేసు క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి మార్గదర్శకం అన్నారు.శాంతి సహనం కరుణ ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని బోధించిన జీసస్ మాటలు సదా అనుసరించాల్సిన మార్గం అన్నారు.కరుణామయుడు జీసస్ పుట్టినరోజున మీ జీవితంలో ఆనందాలు నిండాలని, శాంతి, సౌభాగ్యాలు కలగాలని కోరుకుంటు న్నారు. ఏసుక్రీస్తు నేర్పిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సర్వమత హితంగా పరిపాలన చేస్తుంది. అన్ని మతాల ప్రజల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం స్థిర సంకల్పంతో కట్టుబడి పని చేస్తుందన్నారు. క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నడిచే విధంగా కృషి చేయాలన్న ఎమ్మెల్యే నాగరాజు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సుధీర్,రవీందర్,కొండేటి అనిత,వర్ధన్నపేట టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భానుప్రకాష్, నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కృష్ణారెడ్డి,ప్రభాకర్ గౌడ్,సిల్వేరు శ్రీధర్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## క్రిస్టమస్ వేడుకలల్లో పాల్గొన్న చిన్న కోర్వోల్ కాంగ్రెస్ నాయకులు



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్నకోర్వోల్ గ్రామ చర్చిలో క్రిస్మస్ వేడుకలకు హాజరైన చిన్న కోర్వోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదరులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని కొనసాగించాల్సిందిగా అభివృద్ధి ప్రదాత నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, టీ పీ సీ సీ మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్తి అశోక్ ఆధ్వర్యంలో చిన్న కోర్వుల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని ఎల్లయ్య, చింతల వేణుగోపాల్, గంగపురి చంద్రమౌళి, కొయ్యడ ఐలయ్య, కొయ్యడ రాజు, మాజీ ఉపసర్పంచ్ ఆత్మకూరి శ్రీనివాస్,పడాల రాజు, ఆత్మకూరు సతీష్,జంపాల వెంకన్న, ఆత్మకూరి సారంగపాణి,ఆత్మకూరు శ్రీనివాస్ ఎల్ ఐ సి, బొడ్డుపల్లి యాకయ్య, చింతల నవీన్, బొడ్డు చంద్రమౌళి, పులి రాజు, పులి రంజిత్, అన్న బోయిన పెద్దరాజు, తొగరు రాజు, మంద రమేష్,భూక్య హరిలాల్, కాసాని అశోక్, కాసాని వీరస్వామి, గుగులోతు శ్రీనివాస్, మంద అశోక్ పాల్ చిన్నకోర్వాల్ క్రైస్తవ సంఘ కాపరి (పాస్టర్) , కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘం నాయకులు ఎదురబోయిన కమలమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఎలికట్ట గ్రామంలో నూతన ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం

- ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- వాటర్ ప్లాంట్ యజమాని రవికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ





**తొలి అక్షరం/ఫరుక్ నగర్, డిసెంబర్25:** ఫరుక్ నగర్ మండలం లో ఎలికట్ట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఆర్వో వాటర్ ప్లాంట్ యజమాని రవి సాదరంగా ఆహ్వానించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బెంది శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయి యాదవ్, మాజీ సర్పంచ్ యాదయ్య, కంటెస్టెడ్ యంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రామస్వామి మరియు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఆరో వాటర్ ప్లాంట్ యజమాని రవికి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారం బాగా అభివృద్ధి జరిగి ఆర్థికంగా ముందుకు సాగాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆకాంక్షించారు.

## మేమంతా ఒకటే నోచ్..

- ఒకే వేదికపై కన్పించని నేతలు, క్రిస్మస్ జన్మదిన వేడుకలోకన్పించిన వేళ..




**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 25:** మండలంలోకాంగ్రెస్ పార్టీలో కీలకనేతలు,వారు స్థానిక శాసనసభ ఎన్నికలో ఎమ్మెల్యే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తీవ్రంగా కృషి చేసి మానుకోట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేశారు.ఇప్పటి వరకు బాగానే ఉన్నా,ఇటీవల జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మండల కేంద్రానికి వచ్చిన సందర్భంలో జరిగిన పరిణామాలు ఆసక్తికర పరిణామాలు చోటుచేసు కున్నాయి.అనంతరం జరిగిన సభలో సమావేశాలకు దూరంగా ఉన్న బుధవారం మండల కేంద్రంలో సెయింట్ పీటర్ ఇంటిర్రియల్ బాఫిస్ట్ చర్చిలో జరిగిన "క్రీస్తు జన్మ దిన వేడుక"లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన సమావేశంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎదళ్ళ యాదవ రెడ్డి,మాజీ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డిలు ఒకే వేదికలో కన్పించడం పాల్గొని పార్టీ శ్రేణుల మరింత ఉత్సాహాన్ని నింపాయి,పార్టీలో గ్రూప్ లుగా చెలామణి అవుతున్న నేపథ్యంలోఆఇరు వురి నేతలు ఒకే వేదికపై ఉన్న వారిని చూసి మేమంతా ఒకటే నొచ్ అని పార్టీ కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.

## చెన్నారావుపేట ప్రజలందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

- చెన్నారావుపేట సహకార సంఘం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి



**తొలి అక్షరం/చెన్నారావుపేట డిసెంబర్ 25:** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చెన్నరావుపేట మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన చెన్నారావుపేట సహకార సంఘం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరుణ, ప్రేమ, క్షమ,సహనం, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని తద్వారా మానవాళిని సత్య పదం వైపు నడిపించేలా ఏస్తుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని చెప్పారు.మానవత్వానికి చెడు నుండి మంచికి దురాశ నుండి దాతృత్వం త్యాగాలకు జీసస్ బాటలు వేశారని ఆయన తెలిపారు. క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నడిపిస్తాయని కోరుకుంటున్నాను అన్నారు.

## రాజులకు రాజు మహా రాజు, లోకానికి వెలుగు ఏసుక్రీస్తు

- క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్




**తొలి అక్షరం/కేసముద్రం, డిసెంబర్ 25:** బుధవారం కేసముద్రం మండల కేంద్రంలో షాలేము ప్రార్థన మందిరంలో క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్ పాల్గొన్నారు 'కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు. తద్వారా మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా మార్గనిర్దేశం చేశాయని దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు సేవా కార్యక్రమాలతో జీసస్ బాటలు వేశారు' అని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ గారు తెలిపారు.ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకోవడానికి ఎల్లప్పుడూ నేను సిద్ధంగా ఉంటానన్నారు.మహబూబాబాద్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే శక్తి ఆ ప్రభువు అందించేలా ప్రార్థించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ సందర్భంగా క్రిస్మస్ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ బండారు వెంకన్న, పట్టణ అధ్యక్షులు రావుల మురళీ, ధన్నసరి మాజీ ఎంపీటీసీ బాలు నాయక్, మాజీ సర్పంచ్ వెంకన్న,వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాస్టర్లు, క్రీస్తు భక్తులు పాల్గొన్నారు.

## బాధితులు కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ కమిటీ చైర్మెన్ హన్మాండ్ల తీరుపతి రెడ్డి

- ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని ఝన్సీ రెడ్డి,ఆదేశాల మేరకు పరామర్శ



**తొలి అక్షరం/పెద్దవంగర, డిసెంబర్ 25:** మండలంలోని చిట్యాల గ్రామం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదూరి యాకయ్యను తోరూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పిసిసి సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల ఈదురు యాకయ్య కూతురు లావణ్య 23 అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న మార్కెట్ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి లావణ్య చిత్రపటానికి పూల మాళలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం లావణ్య ,కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ డైరెక్టర్ బానోత్ గోపాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు పాక శ్రీనివాస్, సీనియర్ నాయకులు వెంకటరంగారెడ్డి,మండల యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, గ్రామ యూత్ అధ్యక్షులు మొగులాగని రజినీకాంత్, మాజీ వార్డ్ మెబార్స్, ఇందిరమ్మ కమిటీ మెబార్స్, తోపాటు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్25:** క్రిస్మస్ పండుగ సందర్భంగా ఐనవోలు మండల కేంద్రం లోని రోమన్ క్యాథలిక్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ....క్రైస్తవ సోదర సోదీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నమని,రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకోవడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగిందని, నన్ను మెజారిటీతో గెలిపించడంలో మీ పాత్ర కూడా ఉందని నేను ఆశిస్తూ ఈ రోజు అధికారికంగా ఒక ఎమ్మెల్యే హెూదాలో క్రైస్తవ సోదర సోదరీమణుల మధ్య వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఆ క్రీస్తును కృప కటాక్షాలు ఎల్లవేళలా వర్ధన్నపేట నియోజక వర్గ ప్రజలపైన ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలియజేశారు.వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పాస్టర్ల కుటుంబాలకు నా సొంత నిధులతో సుమారు 700 మందికి బట్టల పంపిణీ చేశానన్నారు.శాంతి సహనం కరుణ ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని బోధించిన జీసస్ మాటలు సదా అనుసరించాల్సిన మార్గం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్,మండల మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు బరిగేల భాస్కర్, కొండేటి దిలీప్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి,జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి,రాయపురం సాంబయ్య,బొల్లెపలి మధు,సంపత్ గౌడ్,ఎస్సీ నాయకులు కొత్తూరు సునీల్,బరిగేల కుమారస్వామి, మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు,చర్చ్ పాస్టర్ దైవజనులు దైవ సేవకులు తదితరులు పాల్గొన్నారు.





## సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి సభ్యులు సొంటి రెడ్డి

**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 25:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పేరాల ఉపేందర్ తండ్రి మల్లయ్య, సంవత్సరికం కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పిసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు ఇదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కేవీస్ రెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్ రావు, బి సుబ్బారెడ్డి, నాయకులు గంధం సుధాకర్, వనం యాకాంతం, ఎం, వెంకటేశ్వర రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కొందుర్గులో నయారా పెట్రోల్ పంప్ ప్రారంభోత్సవం

- ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/కొందుర్గు, డిసెంబర్25:** కొందుర్గు మండల కేంద్రంలో నయారా పెట్రోల్ పంపు ప్రారంభోత్సవం జరిగింది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నయారా పెట్రోల్ పంపును ప్రారంభోత్సవం చేశారు. శ్యాంసుందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, సింగల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మంజుల మల్లేష్ గౌడ్, సిమెంట్ రాములు గౌడ్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నరేందర్, జాకారం శేఖరు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టమస్ సందర్భంగా దుప్పట్లు స్వీట్స్ పంపిణీ

- యేసుక్రీస్తు లోకానికి వెలుకై ఉన్నారు బనిశెట్టి విజయ వెంకటేష్..




**తొలి అక్షరం/కేసముద్రం డిసెంబర్ 25:** ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న యేసు క్రీస్తు జన్మదిన వేడుకలలో క్రిస్టమస్ ను పురస్కరించుకొని పి డి ఎస్ ఎస్ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి విజయ వెంకటేష్ ల ఆధ్వర్యంలో కేసముద్రంలో ప్రజలకు నిరుపేదలకు బంధుమిత్రులకు స్వీట్స్ తీపి పదార్థాలను పంచి పడుతూ, నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ యేసుక్రీస్తు ఈ లోకానికి వెలుగై ఉన్నారని ఏసుప్రభు బోధనలో పేదవారికి నిరుపేదలను ఆదరించాలని వారికి సహాయం చేయాలని తెలిపారని ఆ మాటను బట్టి మేము సేవా కార్యక్రమాలను చేస్తున్నామని ప్రపంచవ్యాప్తంగా కూడా సేవా కార్యక్రమాలు చేస్తామని దేవుని దయ ప్రజల దీవెనలు మాకు కావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో లోకేష్ అక్షర ప్రతిష్టిత పాల్గొన్నారు.

## పుట్టు పంచలు కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు

**తొలి అక్షరం/పాపన్నపేట, డిసెంబర్ 25:** మండల కేంద్రమైన పాపన్నపేటలో బుధవారం సీనియర్ జర్నలిస్ట్ మోహన్ రాజు మనవల పుట్టు పంచల కార్యక్రమం నిర్వహించారు. పాపన్నపేటలోని ఒక ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమనికి పలువూరు ప్రముఖులు హాజరయ్యారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, బిఆర్ యస్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి, పాపన్నపేట మాజీ, జడ్పిటిసి సభ్యులు మల్లప్ప, మాజీ ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి. మండల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# కేవల్ కిషన్ ముదిరాజ్ జాతర వాల్ పోస్టర్ విడుదల చేసిన ముదిరాజ్ నాయకులు

- ఆయన వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం జాతర నిర్వహించడం అక్కడి ప్రజల ఆనవాయి
- కేవల్ కిషన్ ముదిరాజ్ జీవితం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికే అంకితం
- వాల్ పోస్టర్ విడుదల చేసిన ముదిరాజ్ మహాసభ షాద్ నగర్ అధ్యక్షుడు మంగ వెంకటేష్ ముదిరాజ్

**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్25:** ఈ నెల 26న మెదక్ జిల్లా పోలంపల్లిలో నిర్వహించే కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా నిర్వహించే జాతరను విజయవంతం చేయాలని ముదిరాజ్ మహాసభ షాద్ నగర్ తాలూకా అధ్యక్షుడు మంగ వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. బుధవారం షాద్నగర్ పట్టణంలోని పండగ సాయన్న విగ్రహా ఆవరణలో జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్లను షాద్నగర్ ముదిరాజ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. దోపిడీ దారుల గుండెల్లో దడ పుట్టించి, రైతు కూలీల కోసం ప్రాణత్యాగం చేసిన ప్రజల మనిషి కేవల్ కిషన్ ముదిరాజ్ అని అన్నారు. మెదక్ జిల్లాలో జన్మించి, ఆ ప్రాంత ప్రజలకు దేవుడిగా నిలిచిపోయిన మన జాతి బిడ్డ కేవల్ కిషన్ ముదిరాజ్ తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని తనకున్న 120 ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచడమే కాకుండా మెదక్ జిల్లా వ్యాప్తంగా భూస్వాముల దగ్గర ఉన్న 10000 ఎకరాల



భూమిని పేద ప్రజలకు పంచిన సాయుధ పోరాట వీరుడు కేవలం కిషన్ మన తెనుగోళ్ల జాతి బిడ్డ. మెదక్ జిల్లాలోని తురకల మాదాపూర్ గ్రామంలో నారాయణ-మున్నబాయ్ దంపతులకు 1920లో కేవల్ కిషన్ జన్మించాడు. 1941లో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డిగ్రీ పట్టా పొందాడు. అప్పటి భూస్వాములనిజాముల అరాచకానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని మెదక్ జిల్లా నుండి నడిపాడు. జక్కన్నపేట గ్రామానికి చెందిన బ్రాహ్మణ చెరువు భూములకు సంబంధించిన విషయంలో పోలీసులు తుపాకులు గురిపెట్టినా భయపడకుండా ఆ భూములను పేద ప్రజలకు పంచాడు. చాలా గ్రామాలలో భూస్వాముల అధీనంలో ఉన్న భూములను పేద ప్రజలకు పంచాడు. 1951-52 లో జరిగిన ఎన్నికల్లో పీపుల్స్ డెమోక్రసీ పార్టీ నుండి మెదక్ స్థానానికి పోటీ చేసి 200 ఓట్ల తేడాతో ఓడిపోయాడు. 1964లో అదే నియోజకవర్గం నుండి ఆయన భార్య ఆనందాదేవి గెలుపొందడం జరిగింది. ఆమె "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" అనే నినాదంతో ఎమ్మెల్యే పదవికి



రాజీనామా చేయడం విశేషం.దతహసీల్దారు ఉద్యోగం వచ్చినా వెళ్లకుండా ప్రజల వైపు నిలబడి, పోరాటం చేసి, భూస్వాముల మెడలువంచి పేద ప్రజలకు పదివేల ఎకరాలు భూమిని పంచిన యోధుడు కేవల్ కిషన్ ముదిరాజ్ జాతి బిడ్డ 1960 డిసెంబర్ 26 న అప్పటి ప్రభుత్వం యాక్సిడెంట్ రూపంలో హత్య చేయడం జరిగింది. ఈ వీరుడి చరిత్రను పాఠ్య పుస్తకాలలోకి తీసుకోకుండా, అగ్రవర్ణ ప్రభుత్వాలు కుట్ర చేశాయి. కాని అక్కడి ప్రజలు ఆయన చనిపోయిన ప్రాంతంలో కేవల్ కిషన్ ను స్మరిస్తూ జాతర జరపడం విశేషం. ఒక పోరాట యోధుడిని స్మరిస్తూ జాతర జరపడం అనేది చరిత్రలో ఎక్కడా లేదు. ఈ కార్యక్రమంలోఅందే బాబయ్య, అంచ రాములు, కానుగు అనంతయ్య, కొండే యాదయ్య,అందే పైలయ్య, శ్రీధర్ వర్మ, మంగ అశోక్, కుడుముల బాలరాజ్,అంజయ్య, యాదయ్య, కానుగు భూపాల్, మానపాటి ప్రదీప్ మరియు ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే శక్తి ఆప్రభువు ప్రసాదించాలి..!!

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్..
- ప్రేమ పూర్వక వాతావరణంలో క్రిస్మస్ వేడుకలు..
- క్రైస్తవులకు అండగా నేనున్నాను..

**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 25:**నియోజక వర్గ అభివృద్ధి, ప్రజలకు సేవ చేసే శక్తిని ఆప్రభువు ప్రసాదించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముఖ్య మురళి నాయక్ అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గం నెల్లికుదురు మండల కేంద్రంలోని ఇంటీరియల్ బాప్టిస్ట్ చర్చ్ ప్రార్థన మందిరం క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదం,ఆప్రభు దీవెనలతోనే ఎమ్మెల్యేగా మీ ముందు వచ్చిన నేను నియోజకవర్గం ప్రజలకు సేవలు చేయడమే తమ అభిమతమని ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు.హిందూ మత సాంప్రదాయాలు పరిపా లిస్తున్నటు వంటి ముస్లిం సోదరులు క్రైస్తవులు అందరూ సమానమేనని ఎవరికి నచ్చిన సంప్రదాయాలు వారు పాటించవచ్చాన్నారు.ఎటువంటి సమస్యలు వచ్చిన నా దృష్టికి తీసుకొని రండి మీకు ఎటువంటి ఇబ్బంది కలిగిన, ఎవరు ఇబ్బంది పెట్టిన మీకు ఇబ్బంది కలగకుండా చూసుకునే బాధ్యతను తీసుకుంటానాని హామీఇచ్చారు.దేశంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛా







యుత వాతావరణంలో జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని స్పష్టం చేశారు.కేంద్ర హెూమ్ మంత్రి రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ ని అవమానించడం భారతావనికి సిగ్గుచేటని,మన జీవితాలను నాశనం చేసే అధికారం ఎవరికీ లేదని అన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు.క్రిస్టియన్ సోదర




సోదరిమనులకు మరోసారి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యాదవ రెడ్డి.డిసిసి ఉపా ధ్యక్షులు బాలాజీ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,మాజీ వైస్ ఎంపీ పీ జెల్ల వెంకటేశ్ ,మండల సినియర్ నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి ,మద్ది వెంకన్న, మండల యూత్ అధ్యక్షులు మద్ది రాజేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్ ఏఎంసి డైరక్టర్ భాస్కర్ నాయక్, మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మోజస్ పాల్, ప్రధాన కార్యదర్శి జి. అబ్రామ్, కోశాధికారి విజయపాల్ సీనియర్ పాస్టర్లు ఆర్ రాజేంద్ర కుమార్,క్రీస్తు సంఘం ప్రధాన సేవకులు అబ్రహం (మహేందర్) జోసెఫ్ రెడ్డి ,సత్యం లాలు ఏలియా రాజు , గ్రామ నాయకులు, అధికారులు క్రిస్టియన్స్ సోదరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాజ్ పాయ్ సేవలు మరువలేనివి

- అటల్ బిహారీ వాజ్ పాయ్ 100వ జయంతి వేడుకలు
- బీజేపీ తొర్రూర్ మున్సిపాలిటీ అద్యక్షులు పల్లె కుమార్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 25:** వాజ్ పాయ్ సేవలు మరువలేనివి అని బీజేపీ తొర్రూర్ మున్సిపాలిటీ అద్యక్షులు పల్లె కుమార్ అన్నారు.భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తొర్రూర్ శాఖ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్ పాయ్100 వ జయంతి వేడుకలు తొర్రూర్ లో ఘనంగా నిర్వహించారు.తొర్రూర్ స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన అటల్ జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఈసందర్భంగా బీజేపీ తొర్రూర్ మున్సిపాలిటీ అద్యక్షులు పల్లె కుమార్ మాట్లాడుతూ..సాధారణ నిరుపేద కుటుంబంలో జన్మించిన అటల్ జీ అనేక కష్టనష్టాలను ఎదుర్కొని ప్రధానమంత్రి స్థాయికి ఎదిగాడని, జాతీయ వాద సిద్ధాంతాన్ని ఆకలింపు చేసుకుని ఆరెస్సెస్,జనసంఘ్ వంటి సంస్థల్లో పనిచేసి జనతా పార్టీ తో కలిసి దేశంలో కాంగ్రెస్సేతర తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు అని తెలిపారు.బీజేపి పార్టీ ని స్థాపించి అతి తక్కువ కాలంలో దేశంలో అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత వాజ్ పాయ్ కే దక్కింది అని తెలిపారు.వాజ్ పాయ్ ప్రధానమంత్రి గా ఉన్న పదేళ్ళు అభివృద్ధిని పరుగులెత్తించారని,ధేశంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన జాతీయ రహదారుల నిర్మాణం,స్వర్ణ చతుర్భుజీ రోడ్లు, గ్రామీణ



సఢక్ యోజన పథకం కింద ప్రతీ గ్రామానికి రహదారుల నిర్మాణం చేశారు అని, ఇంటర్నెట్,సెల్ ఫోన్ వంటి వాటిని మన దేశంలో పరిచేసి టెలీ కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేశారు అని తెలిపారు.పోఖ్రాన్ లో అణు పరీక్షలు నిర్వహించి భారతీయ శాస్త్రవేత్త ల సత్తాను ప్రపంచానికి చాటి చెప్పారు అని, కార్గిల్ లో దాయాది పాకిస్థాన్ దొంగ చాటుగా భారత భూభాగాన్ని దురాక్రమించాలని పన్నాగం పన్నితే పాక్ ను చిత్తు చిత్తుగా ఓడించి పాక్ సేనలను తరిమి తరిమి కొట్టి భారత సైన్యం పరాక్రమాన్ని మరోసారి నిరూపించిన ఘనత వాజ్ పాయ్ కే దక్కింది అని, అభివృద్ధి - సుపరిపాలనకు మారుపేరుగా వారి పాలనా కాలం కొనసాగింది అని,వాజ్ పాయ్ గారి వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న నరేంద్ర మోడీ అనునిత్యం పేదల సంక్షేమం కోసం, అభివృద్ధి మంత్రాన్ని జపిస్తూ భారత్ ను విశ్వ గురువు స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, జిల్లా కార్యదర్శి రచ్చ కుమార్,రూరల్ మండలం అద్యక్షుడు బొచ్చు సురేష్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గట్టు రాంబాబు,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు చెన్నోజు విజయ్ కుమార్,నడిగడ్డ సందీప్,గంధం రాజు,సిహెచ్.శ్రీనివాస్, కడెం యాకయ్య, మచ్చ ఉదయ్,బొల్లు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాతకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

- రూపాయలు 409.58 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ముఖ్యమంత్రికి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం



**తొలి అక్షరం/పాపన్నపేట, డిసెంబర్ 25:** మొట్టమొదటిసారిగా ఏడుపాయలకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, వైద్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు లకు ఏడుపాయల అధికారులు వేద పండితులు ఘన స్వాగతం పలికారు. వీరు ఏడుపాయలకు చేరుకోగానే ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా దుర్గామాత ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి409.58 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా ఏడుపాయలకు చేరుకున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులకు ఎంపీలకు ఎమ్మెల్యేలకు దేవదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ బాబు ఈవో చంద్రశేఖర్ మేల తాళాల చప్పులమధ్య వేద బ్రాహ్మణులు ఘనంగా పూర్ణ కుంభ స స్వాగతం పలికారు. దుర్గామాత ఆలయంలోకి వెళ్ళిన ముఖ్యమంత్రి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రులు కొండ సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ తో పాటు ఎంపీలు రఘునందన్, రావు సురేష్ షెట్కర్, ఎమ్మెల్యేలు మైనంపల్లి రోహిత్ రావ్, సంజీవరెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు ,మదన్ రెడ్డి లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి మంత్రులకు ఎంపీ ఎమ్మెల్యేలకు దుర్గ మ్మవారి ఫోటోతో కూడిన మెమెంటో లను అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు .అనంతరం మెదక్ జిల్లా మరియు నియోజకవర్గ అభివృద్ధి పనులతో పాటు ఏడుపాయల అభివృద్ధి పనులకు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో రూ409.58 కోట్ల పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయానికి విచ్చేసే ప్రధాన రహదారినీ రెండు వరసల రొడ్డుతో పాటు డివైడర్ ఫ్లడ్ లైట్ల ఏర్పాటుకు 35కోట్ల తో పాటు మెదక్ జిల్లా కేంద్రంలో మహిళా శ్రీ శక్తి భవన నిర్మాణం కోసం 5కోట్లు, గిరిజన తండాలకు రవాణా సౌలభ్యం రోడ్ల నిర్మాణం కోసం 52.76కోట్ల, 205కోట్ల తో యంగ్ ఇండియా, ఇంటిగ్రెట్ పాఠశాల, ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణల కోసం 7.4కోట్ల పనులకు శంకుస్థాప చేసిన వాటిలో ఉన్నాయి .రూ 102 కోట్ల 32వేల 40వేల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించారు . కార్యక్రమ అనంతరం ముఖ్యమంత్రి స్థానిక నాయకుల కు కార్యకర్తలకు కరచాలనం చేస్తూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగుతూ మెదక్ శతాబ్ది వేడుకల లో పాల్గొనేందుకు వాహనంలో పయనమయ్యారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీలు రఘునందన్ రావు, సురేష్ శెట్కార్, స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే హనమంత రావు,జూకల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్రా వు, నారాయణనఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రావు, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, నిలం మధు ముదిరాజ్, శ్రవణ్ కుమార్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, చీఫ్ సెక్రటరీ సంగీత,ఐజీ చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల అధికారుల తో పాటు స్థానిక నాయకులు జిల్లా కిసాన్ సెల్ అద్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రశాంత్ రెడ్డి, గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి మృతి

**తొలి అక్షరం/వెల్గటూర్, డిసెంబర్ 25:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల్ రాజారాం పల్లి గ్రామం మృతుడు గన్నేరువరం చంద్రయ్య రామయ్య, 35 సంవత్సరాలు, కులం రజక చెందినవాడు అతనిపై 2015 సంవత్సరంలో సిరిమల్ల లీలావతి అనునామే కేసు పెట్టగా అట్టి కేసు ఇప్పుడు ట్రయల్ నడుస్తున్నది అట్టి కేసులో మృతునికి శిక్ష పడుతుందని భయపడుతూ తన హార్వెస్టర్ సరిగానడవకపోవడంతో రెండు లక్షల రూ.లు నష్టంవచ్చినది మూడు లక్షల రూపాయలు బయట అప్పులు చేసినాడు అట్టి అప్పులు తీర్చడం కష్టంగా మారి తనకు శిక్ష పడుతుందని భయపడి తేదీ 19- 12-2024 రోజున ఏదో గడ్డి మందు త్రాగి ఆత్మహత్య ప్రయత్నం చేసినాడు. ఈరోజు అనగా తేదీ 25-12-2024 న ఉదయం 5: 42 నిమిషాలకు ప్రతిమ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినాడు అని మృతుని భార్య గన్నేరువరం లత దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి ఎస్సై ఉమాసాగర్ దర్యాప్తు ప్రారంభించారు.



# క్యాన్సర్‌కి ఆన్సర్ మనమే...



- హోమియోపతి సీనియర్ కన్సల్టెంట్ డా.గన్నంరాజు దుర్గాప్రసాద్ రావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్25:** మారిన జీవనశైలి రక రకాల ఆహారపు అలవాట్ల వల్ల పురుషులు,మహిళలు అనే లింగభేధం లేకుండా ప్రస్తుతం చాలా మంది అనేక రకాల క్యాన్సర్ల బారిన పడుతున్నారు.క్యాన్సర్ ఎవరికి ఎప్పుడు,ఎందుకు ఎలా వస్తుందో చెప్పలేము.క్యాన్సర్ శరీరంలోని ఏ భాగంలోనైనా రావొచ్చు.నోరు,ఛాతీ, ఊపిరితిత్తులు, గొంతు,స్వరపేటిక,రొమ్ము ,శ్వాసకోశ, ప్రోస్టేట్, పెద్ద ప్రేగు,జీర్ణాశయ,కాలేయ,గర్భాశయ క్యాన్సర్ ల వంటి ఎన్నో క్యాన్సర్ రకాలు ఉన్నాయి.అయితే గడిచిన 30 సంవత్సరాల్లో ప్రపంచ వ్యాప్తంగా 50ఏళ్ల లోపు వయస్సు గల వారిలో క్యాన్సర్ కేసులు ఏకంగా 79 శాతం పెరిగాయంటే ఈ వ్యాధి ప్రభావం ఏ మేర వ్యాపిస్తుందో తెలుస్తుంది.

## క్యాన్సర్ అంటే ఏమిటి ?:

సాధారణంగా మన శరీరంలో కణ విభజనలు ఒక క్రమ పద్ధతిలో జరుగుతాయి.అయితే కొన్ని కారణాల వల్ల ఆ కణాలు నియంత్రణ కోల్పోయి చాలా వేగంగా, అనియంత్రితంగా విభజన చెంది కణ సమూహాలుగా ఏర్పడే స్థితినే క్యాన్సర్ అంటారు. ఈ కణ సమూహాలను 'కణితి'(ట్యూమర్) అని పిలుస్తారు. క్యాన్సర్ కణాలు ముందుగా స్థానిక కణజాలం పైన దాడి చేసి వాటిని నాశనం చేయడమే కాకుండా మన శరీరంలోని రక్తం మరియు శోషరస వ్యవస్థ (లింఫాటిక్ సిస్టమ్) ద్వారా ఇతర బాగాలకు కూడా వ్యాపిస్తాయి.ఇలా వ్యాపించే క్యాన్సర్ నే 'మెటాస్టాటిక్ క్యాన్సర్ 'అంటారు.అయితే క్యాన్సర్ బారిన పడిన చాలా మంది లో నిరక్షరాస్యత,క్యాన్సర్ పై సరైన అవగాహన లేకపోవడంతో వ్యాధి తీవ్రత పెరిగి ప్రాణాలు సైతం కోల్పోతున్నారు.

## క్యాన్సర్ రకాలు:

క్యాన్సర్ ప్రారంభమయ్యే కణ రకాన్ని బట్టి వివిధ రకాలుగా వర్గీకరించవచ్చు. **కార్సినోమా:** క్యాన్సర్‌లలో కార్సినోమాలు అత్యంత సాధారణ రకం.ఈ క్యాన్సర్ చర్మంలో లేదా శరీరం లోపలి అవయవాలని కప్పి ఉంచే కణజాలంలో ప్రారంభమవుతుంది. ఇందులో బేసల్ సెల్ (చర్మం ) కార్సినోమా,స్క్వామస్ సెల్ కార్సినోమా మరియు ట్రాన్సిషనల్ సెల్ కార్సినోమా అనే వివిధ ఉప రకాలు ఉంటాయి. **సార్కోమా:** కనెక్టివ్ లేదా సపోర్టివ్ టిష్యూల్లో (ఎముక, మృదులాస్థి, కొవ్వు,కండరాలు లేదా రక్త నాళాలలో) ప్రారంభమయ్యే క్యాన్సర్ ను సార్కోమా అంటారు. సార్కోమా క్యాన్సర్ లో లియోమియోసార్కోమా,కపోసి సార్కోమా,ప్రాణాంతక ఫైబరస్ హిస్టియోసైటోమా, లిపోసార్కోమా మరియు డెర్మాటోఫైబ్రోసార్కోమా ప్రొటుబెరాన్స్ అనే ఉప రకాలు ఉంటాయి. **లుకేమియా:** ఇది తెల్ల రక్త కణాలలో ఏర్పడే క్యాన్సర్. ఇది ఎముక మజ్జలో (బోన్ మ్యారో) రక్త కణాలను తయారు చేసే కణజాలంలో వస్తుంది. **లింఫోమా మరియు మైలోమా:** ఈ క్యాన్సర్‌లు రోగనిరోధక వ్యవస్థ కణాల్లో ప్రారంభమవుతాయి. మెదడు,వెన్నుపాము క్యాన్సర్‌లు:ఇవి కేంద్ర నాడీ వ్యవస్థలో ఉత్పన్నమయ్యే క్యాన్సర్‌లు. చాలా క్యాన్సర్లలో 4 దశలు ఉంటాయి.అయితే శరీరంలో కణితి స్థానం మరియు పరిమాణం బట్టి దశ-1,దశ-2,దశ-3,దశ-4లుగా వర్గీకరించవచ్చు.

## క్యాన్సర్ రావడానికి గల కారణాలు:

శారీరక శ్రమ బొత్తిగా లేకపోవడం,ఊబకాయం కలిగి ఉండడం,రక్తంలో చెక్కర స్థాయిలు అధికంగా ఉండడం,ఉప్పు అధికంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం పండ్లు,పాలను తగినంతగా తీసుకోకపోవడం.పొగాకు వాడకం మద్యం సేవించడం వారసత్వంగా కూడా క్యాన్సర్ వ్యాధి వచ్చే అవకాశాలున్నాయి.మన శరీర కణాలు పని చేసే విధానం,విభజన ప్రక్రియలని నియంత్రించే నిర్దిష్ట డి ఎన్ఏ జన్యు పరమైన మార్పులు కూడా కాన్సర్ కి కారణమవుతాయి.రేడియేషన్ ప్రభావానికి గురికావడం మరియు పర్యావరణ కాలుష్యం కూడా క్యాన్సర్లకు దారితీస్తున్నాయి

## క్యాన్సర్ లక్షణాలు:

జ్వరం విడవకుండా రావడం,అజీర్ణం లేదా గుండెల్లో మంట,రాత్రిళ్లు ఎక్కువ చెమట పట్టడం,గొంతు మరియు ముక్కు నుంచి రక్తం కారడం దగ్గు మానకుండా రావడం స్వరంలో మార్పు ఊపిరి ఆడకపోవడం ఆకలి లేకపోవడం అనుకోకుండా బరువు తగ్గడం మింగడం లో ఇబ్బంది పడడం.రక్త వాంతులవ్వడం,మూత్రంలో రక్తం,మూత్ర విసర్జన సమయంలో ఇబ్బంది పడడం.శరీరంలో కొత్తగా కణితులు,పుట్టుమచ్చలు ఏర్పడడం , నోటి లోపల చిన్నగా తెలుపు లేదా ఎరుపు బొబ్బలు రావడం , రొమ్ములు ,చనుమొలల్లో చర్మంలో మార్పులు రావడం.

## క్యాన్సర్ చికిత్సలు:

ప్రస్తుతం క్యాన్సర్ నివారణకు కీమో థెరపీ, రేడియేషన్ ,హార్మోన్ థెరపీ,ఇమ్యునో థెరపీ, టార్గెటెడ్ థెరపీ, బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ వంటి సాంప్రదాయక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి.అయితే సర్జరీ సక్సెస్ రేట్ అనేది ఆ క్యాన్సర్ రకం మరియు తీవ్రతను బట్టి ఉంటుంది.ఈ మధ్య కాలంలో క్యాన్సర్ చికిత్స లో ' టిష్యూ ( బయో మెడికల్ ) ఇంజినీరింగ్ ' చికిత్సతో శరీరంలో జీవకణజాల లోని కణాలను పునరుత్పత్తి చెయ్యటం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయని వార్తలు వస్తున్నాయి. అలాగే పెద్ద ప్రేగు క్యాన్సర్ కు ఆరోగ్యకరమైన సమతౌల్య ఆహారంతో ' రిజల్యూషన్ మెడిసిన్ ' అనే కొత్త సహజ సిద్ద విధానాన్ని శాస్త్రవేత్తలు ఆలోచిస్తున్నట్లు సమాచారం. దీనిపై తదుపరి పరిశోధనలు జరగాల్సి ఉంది. అంతేకాకుండా జన్యు పరీక్షలు, రక్త పరీక్షలు, ఇమేజింగ్ పరీక్షలు(సిఎక్స్ ఆర్,యుఎస్జి,సిటి,ఎంఆర్ఐ,పిఈటి - సిటి)బయాప్సీలు వంటి క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్లను త్వరగా గుర్తించవచ్చు.అయితే క్యాన్సర్ కు తొలి దశలోనే చికిత్స తీసుకోవడం ద్వారా క్యాన్సర్ మరణాల్లో దాదాపు సగానికి పైగా మరణాల రేట్లను తగ్గించవచ్చు. ముఖ్యంగా ఆహారపు అలవాట్లను మరియు జీవనశైలిని మార్చుకోవడం ద్వారా క్యాన్సర్ బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చు.

## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ఎలా ?:

స్క్రీనింగ్ పరీక్షల ద్వారా క్యాన్సర్ ను ముందుగా గుర్తిస్తే ప్రాణాపాయం తప్పుతుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,వెల్నెస్ సెంటర్లు,బస్తీ దవాఖానలు,బోధన ఆసుపత్రులు ,సి.జి.హెచ్.యస్ క్లినిక్ లు,మున్సిపల్ క్లినిక్ లల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ సౌకర్యం ఏర్పాటు చెయ్యాలి.సామాజిక వైద్య అవసరాల గురించి ప్రజలకు తెలియజేయాలి.క్యాన్సర్ ను ఎలా నివారించాలి,ముందస్తు సంకేతాలను ఎలా గుర్తించాలి,వ్యాధి గుర్తింపబడితే ఎలాంటి కార్యాచరణ ఉండాలి ? మున్నగు అంశాలతో ప్రచార సాధనాలతో పాటు , సమాచార బుక్లెట్ లు ప్రతి ఒక్కరికీ అందజేయాలి. క్యాన్సర్ పై భయాందోళనలను తొలగించాలి. చికిత్స త్వరగా ప్రారంభిస్తే విజయవంతమైన ఫలితాలు ఉంటాయి. చికిత్సలో ఉన్న అపోహలను తొలగించాలి. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన చికిత్స ఉంటుందని భరోసా కల్పించాలి.

## భారత దేశంలో క్యాన్సర్ ప్రభావం ఎంతవరకు ఉంది ?:

బాగా అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే , మనదేశంలో క్యాన్సర్ ప్రభావం తక్కువే కాని క్యాన్సర్ మరణాలు మాత్రం మనమే అగ్రస్థానం లో ఉన్నాము. కారణం మూడింట రెండు వంతుల కేసులు అడ్వాన్స్ స్టేజ్ లో బయటపడటం. నిరక్షరాస్యత , భయం , అవగాహన రాహిత్యం , పేదరికం మరికొన్ని నిషేధాల వల్ల క్యాన్సర్ ను తెలుసుకోవడం చివరి దశలో మాత్రమే జరుగుతుంది. భారత దేశంలో గుండె జబ్బుల తర్వాత , రెండవ అతి పెద్ద కిల్లర్ వ్యాధి క్యాన్సర్. ఇంకా మనదేశం లో క్యాన్సర్ వ్యాధిని నివారించ గల కారకాలు 70 శాతం.అందులో 40శాతం పొగాకు కారణం , 20శాతం ఇన్ఫెక్షన్లు , 10 శాతం ఇతర కారణాలు.వీటన్నింటికీ మన దగ్గరే ఆన్సర్ ఉన్నందున క్యాన్సర్ ని నివారించడం తేలిక.

## హోమియోపతిలో క్యాన్సర్‌కు చికిత్స ఉందా ?:

క్యాన్సర్ కు హోమియోపతి వైద్యంలో చికిత్స విషయం పక్కకు పెడితే ,ముందుగా ఈ వైద్యం యొక్క పరిధిని తెలుసుకుందాము.క్యాన్సర్ రోగి హోమియోపతి చికిత్సకు వచ్చే సమయానికి వ్యాధి చివరి దశలో ఉంటుంది మరియు అప్పటికే కీమో , రేడియేషన్ తదితర మందుల ప్రభావంతో రోగి ఆరోగ్యం అస్తవ్యస్తంగా ఉండటం వల్ల సరైన నివారణ సాధ్యం కాకపోవచ్చు కాని వాటి దుష్ప్రభావాలను తగ్గించ వచ్చు. సంప్రదాయ వైద్యంతో పాటు సహాయక చికిత్స లాగ హోమియో ఔషధాలు వాడుకోవచ్చు .హోమియో వైద్య చికిత్స తో భయంకరమైన క్యాన్సర్ నొప్పులను నియంత్రణ లో ఉంచవచ్చు. రోగి జీవిత కాలాన్ని పొడి గించడంలో కూడ కొంత ఆశా జనకమైన ఫలితాలు ఉంటాయి. కుటుంబ చరిత్ర ఉన్న ఇతర వ్యక్తులకు లేదా పిల్లలకు , కాన్స్టి ట్యూషనల్ గా ఇచ్చే చికిత్సతో పాటు క్యాన్సర్ నొసోడ్స్ ను వాడటంవల్ల కూడా కొంతవరకు క్యాన్సర్ సోకకుండా జాగ్రత్త పడవచ్చు. ఎవరికైనా శరీరంలో , ముఖ్యంగా స్త్రీలు అనుమానిత కణాల ఎదుగుదలను ముందుగా గుర్తించగలిగితే హోమియోపతి ఔషధాలతో తగ్గించవచ్చు.

## క్యాన్సర్‌కు ప్రివెన్షన్ ఉందా ?:

క్యాన్సర్ రాకుండా జాగ్రత్త పడాలంటే మన జీవన శైలి లో కొన్ని మార్పులు చేసుకోవాలి.కాలుష్య వాతావరణానికి దూరంగా ఉండాలి. పరిసరాల పరిశుభ్రత , వ్యక్తిగత పరిశుభ్రత పాటించా లి. వ్యాయామం తప్పకుండా చెయ్యాలి. పోషక ఆహారాలు తగి నంత తీసుకోవాలి. ధూమపానం , ఆల్కహాల్ మానెయ్యాలి. వంశ పారంపర్యంగా వచ్చే క్యాన్సర్‌లు 10శాతం అవకాశమే ఉన్నం దునముందస్తుజాగ్రత్తలుపాటిస్తేక్యాన్సర్‌కు దూరంగా ఉండవచ్చు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్25:** క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకోని పర్వతగిరి మండల పరిధిలోని ఏనుగల్లు గ్రామ సమీపంలోని బెరచా బాపిస్ట్ చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుపాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఏనుగల్లు గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకురాలు తొర్రి పద్మ,కుమారస్వామి పేద క్రైస్తవులకు చీరలను పంపిణీ చేసే కార్యక్రమం ఏర్పాటు చేయగా ప్రారంభించి పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..క్రైస్తవ సోదర సోదరీమణులకు ఆ ఏసుక్రీస్తు కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు. తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పాస్టర్ల కుటుంబాలకు నా సొంత నిధులతో సుమారు 700 మందికి బట్టల పంపిణీ చేశానన్నారు.నా నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగుల కోసం అంబేద్కర్ ఈ క్లాసెస్ అనే ఆప్ యాప్ ద్వారా ఆన్లైన్ లో విద్యార్థి విద్యార్థులకు కోచింగ్ ఇప్పించామన్నారు. ప్రతి ఒక్క నిరుద్యోగి ఈ యొక్క గొప్ప అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలన్నారు.దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశాన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జటోత్ శ్రీనివాస్, చౌటపల్లి పిఎసిఎస్ చైర్మన్ గొర్రె దేవేందర్, మండల మహిళ అధ్యక్షురాలు మాసాని సువర్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకురాలు తొలి పద్మ - కుమారస్వామి, పాస్టర్ డేవిడ్, మాసాని రవి, భాస్కర్, తో పాటు దైవజనులు దైవ సేవకులు తదితరులు పాల్గొన్నారు.




# డాక్టర్ రాజేందర్ రెడ్డినీ కలిసిన పెదగాని సోమన్న

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్25:** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో బుధవారం పాలకుర్తి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని తలపెట్టినటువంటి సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవానికి విచ్చేసినటువంటి పాలకుర్తి అభివృద్ధి ప్రదాత డాక్టర్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని స్వదేశానికి విచ్చేసిన శుభ సందర్భంగా వారిని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమన్న మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు, సురేందర్, రాజు, రామ్మోహన్ రెడ్డి,కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.





# ముఖ్యమంత్రి రాకకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

- తొలిసారి ఏడుపాయలకు ...

**తొలి అక్షరం/పాపన్నపేట, డిసెంబర్ 25:** ముఖ్యమంత్రి రావడంతో ఆలయ ప్రాంగణం తో పాటు పరిసర ప్రాంతాలన్నీ పోలీసుల కట్టుదిట్టమైన భద్రత వలయం లోకి వెళ్ళిపోయాయి మెటల్ డిటెక్టివ్ డాగ్ స్క్వాడ్ లతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు వేల సంఖ్యలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు హైదరాబాదు నుండి హెలికాప్టర్లో బయలుదేరిన ముఖ్యమంత్రి కొల్చారం మండల వైపు ఏర్పాటుచేసిన హెలీ ప్యాడ్ వద్దకు మధ్యాహ్నం 12 20 నిమిషాలకు చేరుకున్నారు ఆయన రాకను పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు అనంతరం పాపన్నపేట మండలం నాగసానిపల్లి గ్రామ పరిధిలో ఉన్న ఏడుపాయల వనదుర్గా మాత సన్నిధికి మధ్యాహ్నం 12:35 నిమిషములకు చేరుకున్నారు వేద పండితుల పూర్ణకుంభ స్వాగతం మధ్య 12 35 నిమిషాలకు ఆలయ మండపంలోకి ప్రవేశించారు 12 45 కి వన దుర్గామాతకు పట్టు వస్త్రాలను సమర్పించి వేద ఆశీర్వచనము అందు కు న్నారు పూజా కార్యక్రమాలు సన్మాన కార్యక్రమాలు అనంతరం ఆలయ ప్రాంగణంలో మెదక్ జిల్లా అభివృద్ధి పనులతో పాటు నియోజకవర్గ ఏడుపాయల అభివృద్ధి పనులకు వెంట వచ్చిన మంత్రులతో కలిసి భూమి పూజ చేశారు ఒంటిగంట పది నిమిషాలకు బయలుదేరిన ముఖ్యమంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడలేకపోయారు ఏడుపాయలకు వచ్చిన ఆయన భారీగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడి ఏడుపాయల అభివృద్ధికి పాపన్నపేట మండల అభివృద్ధికి వరాలజల్లు కురిపిస్తారను ఉన్నారు కానీ వారి ఆశలు అడియాశలు అయ్యా యి ప్రజలకు అభివాదం చేసుకుంటూ మెదక్ వెళ్ళిపోయారు.

